డాక్టర్ కె లక్ష్మన్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,

బిజెపి రాష్ట్రకార్యాలయంలో నేడు తేదీ 6 10 2018 న జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడిన అంశాలు

డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్ర ఎన్నికలను ఎన్నికల కమిషన్ ప్రకటించడాన్ని బిజెపి రాష్ట్ర శాఖ స్వాగతిస్తోంది. డిసెంబర్ 7న జరిగే ఎన్నికలకు బిజెపిసిద్ధంగా ఉంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సంస్థాగతంగా అదేవిధంగా ఎన్నికలకు పటిష్టమైన యంత్రాంగాన్ని తయారు చేసింది. గత మూడు రోజులుగా అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఖరారు చేయడానికి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. త్వరలోనే రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటీ అభిప్రాయ సేకరణలో వచ్చిన పేర్లన్నీ పరిశీలించి బిజెపి కేంద్ర పార్లమెంటరీ పార్టీ బోర్డు కు పంపించడం జరుగుతుంది. పార్లమెంటరీ పార్టీ బోర్డు సమావేశం అనంతరం అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుంది. నవంబర్ 12న నామినేషన్ల పర్వం ప్రారంభమవుతుంది కాబట్టి ఆ లోపే విడతలవారీగా అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుంది. ప్రజాస్వామ్య విధంగా గెలుపు అభ్యర్థులను పరిగణలోకి తీసుకొని ప్రకటించడం జరుగుతుంది. టిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేక విధానాలపై సమస్యల పరిష్కారం కొరకు ఎప్పటికప్పుడు ఉద్యమాలను పోరాటాలను చేపట్టింది. బిజెపి చేపట్టిన ప్రజా పోరాటాలు, ఉద్యమాలు, తెలంగాణ విమోచన యాత్ర, రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్, ఓటు బ్యాంకు రాజకీయాలకు వ్యతిరేకంగా జన చైతన్య యాత్ర ద్వారా ప్రజలకు వివరించడమే కాకుండా వారిని చైతన్యవంతం చేసింది. కాంగ్రెస్ పార్టీ అవినీతిని, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనను, అవినీతిని, ప్రజలకు తెలియ జేసింది. ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాం. పల్లె పల్లెకు బిజెపి- ఇంటింటికి మోడీ నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 15న మహబూబ్ నగర్ బహిరంగ సభ ద్వారా బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షా ఎన్నికల శంఖారావాన్ని పూరించారు.

ఈనెల 10న కరీంనగర్ లో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సమర భేరి బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ నెల 27, 28 న యువ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాదులో జాతీయ యువ సమ్మేళనం జరగనుంది. 28న జరిగే బహిరంగ సభ లో బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షా  ప్రసంగిస్తారు. తెలంగాణ ఎన్నికలలో కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ప్రచారం నిర్వహిస్తారు. కేసీఆర్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు, నియంతృత్వ విధానాలు, అవినీతి కుంభకోణాలను, కుటుంబ పాలన, రాచరిక పరిపాలనా నిర్వహిస్తున్న విధానాలను ఎండగడుతూ ప్రచారాలను నిర్వహిస్తాం.

మార్పు కోసం బిజెపి- ఈసారి బిజెపి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తాం. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిసిసి అధినేత ఉత్తంకుమార్ రెడ్డి ప్రజా సమస్యలను పక్కనబెట్టి టిఆర్ఎస్ పార్టీ తన పార్టీ వైఫల్యాలను ప్రజల దృష్టి మళ్ళించే విధంగా,

కాంగ్రెస్ పార్టీ అవకాశవాద విధానం ప్రజల దృష్టి మళ్లించడానికి వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ సభ్యసమాజం తలదించుకునే విధంగా పున్న పరుష పదజాలాన్ని తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను అసహ్యించుకుంటున్నారు. వారి దూషణలు తెలంగాణ ప్రజలకే తలవంపులు తీసుకొస్తున్నది. ఒకరినొకరు దూషించుకోవటం ద్వారా పరోక్షంగా ఒకరినొకరు సహకరించుకుంటున్నారడానికి అద్దం పడుతున్నది.

శ్రీ నరేంద్రమోడీ గారు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకున్నది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయుష్మాన్ భవ కార్యక్రమం పెడితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని పేద ప్రజలకు చేరకుండా చేసింది. దీనిని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించ లేక పోయింది. కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజలకు వెళ్లకుండా ఆపినా కాంగ్రెస్ ప్రశ్నించలేకపోయింది. మోడీ ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి వెళ్తే కాంగ్రెస్ కు టిఆర్ఎస్ కు నూకలు చెల్లుతాయని రెండు పార్టీలు ఒకరినొకరు సహకరించుకుంటూ డూప్ ఫైటింగ్ తప్ప రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలలో అసెంబ్లీ లోపలా బయటా ప్రతిపక్ష పార్టీగా పోరాడలేదు.

కెసిఆర్ ప్రసంగంలో నైరాశ్యం టి ఆర్ ఎస్ ఓటమి స్పష్టంగా కనిపిస్తున్నది. కెసిఆర్ గ్రాఫ్ రోజురోజుకు తగ్గుతున్నది అన్న విషయం స్పష్టమై ప్రజల్లో గందరగోళం సృష్టించాలనే ప్రయత్నం కనిపిస్తున్నది. పరస్పర విరుద్ధమైనటువంటి టిడిపి, కాంగ్రెస్, సిపిఐ పార్టీలు కూటమిగా ఏర్పడడం రాజకీయపరమైన, స్వార్థపూరితమైన ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి, చంద్రబాబు నాయుడికి శ్రీ నరేంద్రమోడీ గారి ఫోబియా పట్టుకున్నది, నిద్రలో కూడా శ్రీ నరేంద్ర మోడీ గారిని కలవరిస్తున్నారు, ఆదాయపన్ను ఎగ్గొట్టిన కొంతమంది వ్యక్తులు సంస్థలపైన ఐటి దాడులు జరుగుతే శ్రీ నరేంద్రమోడీ గారి పైన ఆరోపణలు చేయడం రాజకీయాలకు ముడిపెట్టడం ఎంతవరకు సమంజసం, శ్రీ చంద్రబాబునాయుడు నాయుడు కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు, అవినీతి పరులు ఆదాయపన్ను ఎగ్గొట్టే వారిపైన దాడులు జరిగితే గగ్గోలు పెట్టి అవినీతిపరులను కాపాడే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారు, ఐటీ దాడులను ఆంధ్ర ప్రజలకు ముడిపెట్టి చంద్రబాబు దిగజారుడు రాజకీయాలను చేస్తున్నారు.

ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ తో టిడిపితో కలిసి ఎన్నికలలో పొత్తు పె1ట్టుకోవడాన్ని ఏ విధంగా సమర్థించుకుంటారో ప్రజలకు చెప్పాలి. తెలంగాణ ఉద్యమంలో ప్రధానంగా టిడిపిని కాంగ్రెస్ ని ప్రధాన శత్రువులు గా చూసిన కోదండరాం పొత్తు ఏ విధంగా సమర్థించుకుంటారు.

పులిచింతల, పోతిరెడ్డిపాడు గురించి కేసీఆర్ బహిరంగ సభలో మాట్లాడడం పట్ల తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవడానికి ఇకముందు సిద్ధంగా లేరు. వైయస్ రాజశేఖర్ రెడ్డి

ప్రభుత్వంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడుకు పులిచింతలకు శంకుస్థాపన చేసిన విషయం వాస్తవం కాదా? దీనికి కోదండరాం సజీవ సాక్షి. టీఆర్ఎస్ మంత్రులు ఆ జిల్లాలకు ఇన్చార్జిలుగా కొనసాగారు. కడప జిల్లాకు నాయిని నర్సింహారెడ్డి ఇన్చార్జి మంత్రిగా ఉన్నప్పుడే ఆయన కళ్ళముందే శంకుస్థాపన జరిగిన విషయం వాస్తవం కాదా పులిచింతలకు ఆనాడు హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడే శంకుస్థాపన జరిగిన విషయం వాస్తవం కాదా? నేడు ఎన్నికల సందర్భంగా పులిచింతల పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడుతున్నారంటే ఎవరిని మోసం చేయడానికి? అని బిజెపి ప్రశ్నిస్తున్నది. ఈ రెండు ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత కెసిఆర్ కు లేదు ఆనాడు మీ అధికారం కోసం తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోలేదు. ఆనాడు ఈ రెండు ప్రాజెక్టుల గురించి మాట్లాడకూడదని కెసిఆర్ ఫత్వా జారీ చేసిన విషయం వాస్తవం. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి సెంటిమెంటును రగిల్చి ఓట్లు పొందాలని రెచ్చగొట్టాలని ప్రయత్నం తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారు.

ఆనాడు బిజెపి పక్ష నాయకురాలు శ్రీమతి సుష్మా స్వరాజ్ శ్రీ రాజ్ నాథ్ సింగ్ బిజెపి రాష్ట్ర పార్టీ తెలంగాణకు మద్దతు తో పోరాటం తో తెలంగాణ సాధ్యమైంది. పార్లమెంటులో తెలంగాణ వాదనను సుష్మా స్వరాజ్ లేవనెత్తింది చరిత్రను కెసిఆర్ వక్రీకరించే విధానం సరైంది కాదు కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావ టిఆర్ఎస్ పార్టీ మునిగి పోతున్న నావ.

మోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నీతివంతమైన పరిపాలన దేశవ్యాప్తంగా ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారు. తెలంగాణలో కూడా బీజేపీని గెలిపిస్తారన్న నమ్మకం విశ్వాసం మాకు ఉంది. రాహుల్ గాంధీ ఎన్నికల కంటే ముందే అస్త్ర సన్యాసం చేశారు. అందరూ ఒప్పుకుంటేనే ప్రధాని అవుతానని మాట్లాడడం వారి ఓటమిని వారే బహిరంగంగా అంగీకరించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆనవాలు లేకుండా పోతున్నది. అదేవిధంగా తెలంగాణలో కూడా ఆనవాళ్లు లేకుండా పోతుంది కాంగ్రెస్ పార్టీ అవినీతిని కుంభకోణాలను దోపిడీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేదు.

తెలంగాణ ప్రజలు బీజేపీని ఆదరిస్తారన్న నమ్మకం విశ్వాసం బిజెపికి మాకు ఉంది. టిఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగంతో డబ్బులు మద్యం ఏరులై పారినా, ప్రజలు టిఆర్ఎస్ పార్టీని అవినీతి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పి మార్పు కోసం బిజెపి ఈసారి బిజెపికి ఓటు వేయాలని అధికారంలోకి బిజెపి తీసుకురావాలని కోరుతున్నాం. అభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పని చేస్తోంది.

ఇల్లు లేని నిరుపేదలకు, నిరుద్యోగ భృతి లాగా అమెరికాలో ఈ విధానం కొనసాగుతున్నది ముఖ్యమంత్రి ఫాం హౌస్ లో ఉండి ఎక్కడ లేదని కనీస అవగాహన లేకుండా ముఖ్యమంత్రి మాట్లాడడం సరైంది కాదు. జర్నలిస్టులను అనేకసార్లు మోసం చేసిన చరిత్ర కెసిఆర్ ది.